## శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవస్థానం అభివృద్ధి దిశగా పయనం



యాడికి, నవంబర్ 9 (అనంతప్రభ )
యాడికి మండల కేంద్రంలోని శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవస్థానం గత వంద సంవత్సరాల క్రితం నిర్మించబడినది. కాలక్రమేణా పాతబడి ఉన్న ఈ ఆలయ అభివృద్ధి కోసం ఇటీవల స్థానిక వార్తాపత్రికల్లో ప్రచురించిన వార్తలకు భక్తులు విశేషంగా స్పందించారు. భక్తుల సహకారంతో ఆలయంలో టైల్స్ వేయడం, ప్రహరీ గోడను పునర్నిర్మించడం, గాలి గోపురాన్ని నూతనంగా నిర్మించడం వంటి అభివృద్ధి పనులు పూర్తి చేయబడ్డాయి. తాజాగా నూతన గోపురం కలశ స్థాపన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాతలు నగదు రూపంలో, కొంతమంది చిట్స్ రూపంలో సహకారం అందించారని, ఆలయ అభివృద్ధి కార్యక్రమం ఇంకా కొనసాగుతున్నదని, దాతలు ముందుకు వస్తే ఆలయాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లగలమని శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం (98669 21026), కృష్ణమూర్తి (90141 46855), దత్తు స్వామి, శరత్, నాగరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## నారా లోకేష్ ని కలిసిన బిల్డర్ రాము






అనంతపురం, నవంబర్ 9 (అనంతప్రభ )
కళ్యాణదుర్గానికి విచ్చేసిన మన ప్రియతమ నాయకుడు ఆంధ్రప్రదేశ్ విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కళ్యాణదుర్గం రావడం జరిగింది కనకదాసు విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా అనంతపురం నుంచి పెద్ద ఎత్తునతెలుగుదేశం ఉమ్మడి జిల్లాల అగ్ర నాయకులు తెలుగుదేశం కార్యకర్తలు వెళ్లడం జరిగింది మన అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటప్రసాద్ ఆదేశాల మేరకుఎర్రనెలకొట్టాల చెందిన బిల్డర్ రాము ఆధ్వర్యంలో ఎర్రనెలకొట్టాల అభిమానులు కార్యక్రమంలోపెద్ద సంఖ్యలో పాలుగొని ఈ సభను జయప్రదం చేయడం జరిగింది.

## నారా లోకేష్ ని కలిసిన టీడీపీ నాయకులు కమ్మూరు నాగరాజు






అనంతపురం, నవంబర్ 9 (అనంతప్రభ )
అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో శ్రీ భక్త కనకదాసు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన ఐటీ %ః% విద్యాశాఖ మాత్యులు శ్రీ నారా లోకేష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం ఎమ్మెల్యే లు ,ఎంపీ లు ఇతర జిల్లా నాయకులతో కలిసి పుట్టపర్తి శ్రీ సత్యసాయి విమానాశ్రయంలో వీడ్కోలు పలికిన టీడీపీ నాయకులు కమ్మూరు నాగరాజు..

## కోసిగి మండలం కోసిగి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా రమేష్ రెడ్డి



మంత్రాలయం, నవంబర్ 9 (అనంతప్రభ )
మంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండలం కోసిగి పోలీస్ స్టేషన్ పదవీ బాధ్యతలు చేపట్టిన రమేష్ రెడ్డి ని సన్మానించి ఆయనకు వెల్కం చెప్పిన వాల్మీకి బి లక్ష్మన్న జనసేన పార్టీ ఇంచార్జ్, మంత్రాలయం మంత్రాలయం నియోజకవర్గం. లా అండ్ ఆర్డర్ విషయంలో శాంతి భద్రతలు కాపాడి అందరికీ సమానంగా న్యాయం చేయాలని వాల్మీకి బి లక్ష్మణ్ తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ కోసిగి మండల అధ్యక్షులు చింతల గిని వీరారెడ్డి, మరియు కోసిగి మండల నాయకులు చింతలగేని నరసింహులు, రజాక్, చంద్రశేఖర్, అశోక్ మొదలగు నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి పునరుద్ధరణతో యాడికి ప్రజల్లో హర్షం



యాడికి, నవంబర్ 9 (అనంతప్రభ )
యాడికి మండల కేంద్రములోని నిత్యం రద్దీగా ఉండే ప్రభుత్వ ఆసుపత్రి ఇప్పుడు పూర్తిగా కొత్త అందంతో మెరిసిపోతోంది. ఈ మార్పుకు మూలం తాడిపత్రి శాసన సభ్యులు శ్రీ జేసీ అష్మిత్ రెడ్డి, గతములో ఆసుపత్రి తనిఖీ నిమిత్తం సందర్శించిన ఎమ్మెల్యే రోగుల బెడ్లు, గదులు, మరుగుదొడ్లు, పరిసరాల అపరిశుభ్రత తదితర వాటిని చూసి, రోగుల చికిత్స కేంద్రమైన ఆసుపత్రి ఇంత నిర్లక్ష్యంగా ఉండకూడదు అంటూ వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి వెంటనే ఆసుపత్రి పునరుద్ధరణ పనులను చేపట్టాలని ఆదేశించారు. తక్షణ చర్యలు చేపట్టిన ఆయన ఆధ్వర్యంలో ఆసుపత్రిలో వాటర్, ఎలక్ట్రికల్, వాష్‌రూమ్ మరమ్మత్తులు, పెయింటింగ్ పనులు, కొత్త బెడ్ల ఏర్పాటు, అలాగే పరిసరాల శుభ్రత కార్యక్రమాలు వేగంగా పూర్తి అయ్యాయి. ఎమ్మెల్యే స్వయంగా పునరావృతంగా ఆసుపత్రిని సందర్శిస్తూ కాంట్రాక్టర్లకు, అధికారులకు తగు సూచనలు చేస్తూ పనులను పర్యవేక్షించారు. ఫలితంగా యాడికి ప్రభుత్వ ఆసుపత్రి ఇప్పుడు సుందరంగా, పరిశుభ్రంగా, ప్రజలకు అనుకూలంగా మారిందని, స్థానిక ప్రజలు ఈ మార్పును అభినందిస్తూ జేసీ అష్మిత్ రెడ్డి గారి శ్రద్ధ వల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిజమైన ఆరోగ్య కేంద్రంగా మారింది అంటూ హర్షం వ్యక్తం చేశారు

## ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ సంతకాల సేకరణ





యాడికి, నవంబర్ 9 (అనంతప్రభ )
వైఎస్సార్సీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు, తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల ప్రకారం ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆదివారం యాడికి మండల కేంద్రంలో విస్తృతంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేట్ చేతుల్లోకి వెళితే పేద విద్యార్థులు ఎదుర్కొనే ఇబ్బందులు, విద్య అందుబాటులో లేకపోవడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలహీనపరిచే చర్యలను అడ్డుకునేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వెన్నపూస వెంకటరామి రెడ్డి, మండల కన్వీనర్ ఎం.సంజీవ రాయుడు, నగరూరు బ్రహ్మానందరెడ్డి, వేళ్ళబోయిన వెంకటేష్, డి శివ శంకర్, మాబు హుస్సేన్, కర్ణాకర్, రాగుల మోహన్ రెడ్డి, మల్లికార్జున, రోషిరెడ్డి, రామంజినేయరెడ్డి, బాలా సుబ్రహ్మణ్యం, చందన శివశేఖర్ రెడ్డి, నారాయణ రెడ్డి, లక్ష్మిరెడ్డి, కొండారెడ్డి, ఆనంద్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, చలమారెడ్డి, భాస్కర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, రామకృష్ణ, సానిక చంద్ర, వీరారెడ్డిపల్లె రామ్మోహన్ రెడ్డి, బైపిరెడ్డి, అంకాలరెడ్డి, రామకృష్ణ, ఉదయ్ సాయి, సునీల్, భార్గవ్ తదితర నాయకులు పాల్గొన్నారు

## పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక






కూడేరు, నవంబర్ 9 (అనంతప్రభ )
కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997- 2002 సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం రోజున ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయడం జరిగినది. మొట్టమొదటిగా విద్యాబోధన నేర్పించిన గురువులను పూర్వ విద్యార్థిని విద్యార్థులు స్మరించుకుంటు ఉపాధ్యాయులకు, గురువులకు శాలువాలు, పూలహారాలతో సత్కరించారు. 23 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు అందరూ ఒక చోట కలుసుకోవడంతో వారు పాఠశాలలోని విద్యను అభ్యసించిన పాత జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఒక్కొక్కరు ఒక్కొక్క రకమైన వృత్తిలో స్థిరపడినట్లు, ఒకరినొకరు వారి కుటుంబం,పెళ్లి , పిల్లలు తో చాలా సంతోషకరమైన జీవితాన్ని గడుపుతున్నట్లు ఒకరినొకరు కష్టసుఖాలను ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పూర్వ విద్యార్థుల చదివిన పాఠశాల అభివృద్ధి కోసం గుర్తుగా 107,000 వేల రూపాయలతో పాఠశాలలోని నీడను ( స్టేజ్) ను ఏర్పాటు చేశారు.
ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు విద్యార్థినీలు ఉపాధ్యాయులు చలమయ్య నాయుడు,మంజుల వాణి,అలివేలమ్మ, రాంభూపాల్, మల్లికార్జున, శివశంకర్, శ్రీనివాసులు, విద్యార్థులు పాటిల్ గిరీష్ రెడ్డి, మంజు నాథ,ఎస్. అనిల్ కుమార్, నరేష్, బి అనిల్ కుమార్, వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

## నూతనంగా నిర్మించిన మదీన మసీదు ప్రారంభోత్సవం




శింగనమల, నవంబర్ 9 (అనంతప్రభ )
శింగనమల మండలం ఈస్ట్ నరసాపురంలో నూతనంగా నిర్మించిన మదీన మసీదు ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి %ః% ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి గారు పాల్గొన్నారు.మత పెద్దలతో పాటు స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, గ్రామ పెద్దలు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షుడు బొమ్మన శ్రీరామి రెడ్డి, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన డేగల కృష్ణమూర్తి




శింగనమల, నవంబర్ 9 (అనంతప్రభ )
గౌరవ విద్యాశాఖ మరియు ఐటి మంత్రి నారా లోకేష్ నిన్నటి దినమున కళ్యాణదుర్గంలో కనకదాస విగ్రహావిష్కరణ కార్యక్రమము మర్యాదపూర్వకంగా అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి కలవడం జరిగింది

## బెంగళూరు లో కోటి సంతకాలు సేకరణ



మడకశిర, నవంబర్ 9 (అనంతప్రభ )
ఆదివారం ఉదయం బెంగళూరు లో జరిగిన కోటి సంతకాలు సేకరణలో పాల్గొన్న గుడిబండ మండలం వైసిపి అధ్యక్షులు యజ్జరేగౌడ జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ మరియు కెఎన్ పల్లి సర్పంచ్ నాగభూషణ్

## 104 సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

పుట్టపర్తి, నవంబర్ 9 (అనంతప్రభ )
ఆదివారం సిఐటియు కార్యాలయంలో 104 ఎంఎంయు యూనియన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ప్రజా సంజీవని గా పేరు తెచ్చుకున్న 104 సిబ్బంది సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. అరబిందో సంస్థ నుండి ఉద్యోగులకు రావాల్సిన బకాయిలున్నాయన్నారు. ప్రస్తుత యాజమాన్యం భవ్య హెల్త్ కేర్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ కూడా ఉద్యోగులపై పనిభారం పెంచిందన్నారు. ఇప్పటివరకు ఒక్క ఉద్యోగికి కూడా నియామక పత్రం ఇవ్వలేదన్నారు. 104 సంస్థలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి పని భారం తగ్గించాలన్నారు. ఫార్మసిస్ట్ లను నియమించి డిఇఓ లకు డ్రగ్స్ నిర్వహణ బాధ్యతలు మినహాయించాలని, పిఎఫ్ బకాయిలు తక్షణమే చెల్లించాలని, వాహనాలకు ఇన్సూరెన్స్, ఫిట్నెస్ లు చేయించాలన్నారు. ఈ సమావేశంలో 104 ఎంఎంయు యూనియన్ నాయకులు మోహన్, జయచంద్ర, అబ్దుల్లా,నాగరాజు, నరేష్, సిఐటియు జిల్లా కార్యదర్శులు సాంబశివ, పైపల్లి గంగాధర్ పాల్గొన్నారు

## విధేయుల నిబద్ధత గెలిచింది -కోవర్టుల అవకాశవాదం ఓడింది విధేయత కలిగిన తెలుగుదేశం కార్యకర్త

శింగనమల, నవంబర్ 9 (అనంతప్రభ )
ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఎంపీపీ మరియు ఎంపీటీసీలను లోకేష్ కలవడానికి అవకాశం కల్పించింది వారికి ధైర్యం ఇవ్వడం కోసమే. ఎందుకంటే టీడీపీ పార్టీ మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తోంది. అంతేకాకుండా మిగతా టీడీపీ ఎంపీటీసీలు ఎవ్వరూ వైఎస్సార్సీపీ డబ్బుకు లొంగిపోలేదు. తెలుగుదేశం కార్యకర్తలు ఆత్మాభిమానం కోసం, ఆత్మ గౌరవం కోసం పనిచేస్తారని మరొకసారి నిరూపితమైంది. ఎన్నికల ముందు నుంచే ఎంపీపీ తెలుగుదేశం పార్టీలో చేరారు. అక్కడి కొంతమంది స్థానికులు ఆ సమయంలో కొంత అలజడి సృష్టించినా, ఎంపీపీ వెనుక నుంచి టిడిపి విజయం కోసం కృషి చేశారు. అదే కారణంగా మన పార్టీకి మంచి మెజారిటీ వచ్చింది. పార్టీ గెలిచినప్పటి నుండి పాత నాయకులకు గౌరవం, పనులు, పదవులు ఇచ్చాం. ఎస్సీ వర్గానికి చెందిన ఎంపీటీసీ మన కూటమి అభివృద్ధిని చూసి, అవిశ్వాస తీర్మానంలో వైసిపి వైపు వెళ్లకుండా టిడిపికి మద్దతు ఇచ్చారు.%ాజ% మహిళా ఎంపీటీసీ మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించకుండా, ఇలా సోషల్ మీడియాలో వారి ఫోటోలు పెట్టి అవమానించడం ఎంతవరకు సమంజసం.
టిడిపి కార్యకర్తలకు ఎటువంటి అన్యాయం జరగలేదు అందరికీ పనులు, బాధ్యతలు, పోస్టులు ఇచ్చాం.
కానీ ఇప్పుడు, పార్టీలో లబ్ధి పొందిన కొంతమంది సోషల్ మీడియాలో
మహిళలను అవమానించేలా పోస్టులు పెడుతూ
పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారు.
ఒక సాటి తెలుగుదేశం కార్యకర్తగా నేను అడుగుతున్నాను
వైఎస్సార్సీపీ చేసిన, చేస్తున్న అరాచకాలను మీరు ఎప్పుడైనా ప్రస్తావించారా? ఎప్పుడైనా ప్రశ్నించారా?
వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు బిల్లులు ఎలా క్లియర్ చేసుకున్నారు? టిడిపిలో ఉండి వైఎస్సార్సీపీకి బలం చేకూర్చేలా,
ఒక దళిత మహిళా ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పోస్టులు పెడుతూ ఇబ్బంది పెడుతున్నారు. ఎమ్మెల్యే పార్టీ బలపరచడానికి, ఎస్సీ-బీసీ కుటుంబాలను పైకి తీసుకురావడానికి కృషి చేస్తుంటే
ఇలాంటి అనవసర రాజకీయాలు చేయడం బాధాకరం.
ఎంపీపీ అవిశ్వాస తీర్మానం అనేది పార్టీకి సంబంధించిన విషయం.
దానికి అందరూ కట్టుబడి ఉండాలి.ఎందుకంటే తెలుగుదేశం పార్టీ అనేది క్రమశిక్షణతో నడిచే పార్టీ.వైసిపి వారు అవిశ్వాస తీర్మానం పెట్టినప్పుడు,పార్టీ ఆదేశాల ప్రకారం దానిని గెలిపించే బాధ్యత మనదే.అదే విధంగా ఈసారి టిడిపి గెలుపు సాధించింది.



దీనిని విభేదిస్తున్న వారు ఏ పార్టీలో ఉన్నారో వారు తామే ఆలోచించుకోవాలి.టిడిపిలో ఉన్నవారు పార్టీ ఇచ్చిన బాధ్యతలు నిర్వర్తించడం ప్రతి కార్యకర్త ధర్మం.అటువంటి విధేయ కార్యకర్తలను విమర్శించే వారు ఏ పార్టీకే చెందినవారో అది వారి విజ్ఞతకే వదిలేస్తాం.తెలుగుదేశం పార్టీలో ఉన్న కొంతమంది వ్యక్తులు,ఎంపీటీసీలను బెదిరించి, తప్పుడు ఆశలు చూపించి, వైసిపికి అనుకూలంగా పనిచేయడానికి ప్రయత్నించారు.
అలాంటి వారే నిజంగా ఏ పార్టీలో ఉన్నారో వారు చెప్పాలి.
ఎంపీపీ విమర్శిస్తున్న వారు మధ్యలో పార్టీలోకి వచ్చి ఉండవచ్చు.
కానీ మాకు తెలిసినంతవరకు ఎంపీపీ వాళ్ళ కుటుంబం సభ్యులు 1997 నుంచే తెలుగుదేశం పార్టీలో విధేయ కార్యకర్తలు గా ఉన్నారు.
సాధారణ స్థాయి కార్యకర్తగా ప్రారంభమై,
ఈరోజు ఎంపీపీ స్థాయికి ఎదిగారు.
2019లో ఎంపీపీ ఎదుగుదలను తట్టుకోలేక
కొంతమంది కోవర్టులు పార్టీ లోపలే అడ్డంకులు సృష్టించారు.
ఆ సమయంలో స్థానిక పరిస్థితుల వలన వారు తాత్కాలికంగా పార్టీని వీడాల్సి వచ్చింది అది ఇష్టపూర్వకంగా కాదు. రాజకీయాల్లో మార్పులు సహజం.కానీ పార్టీ ఎదుగుదల కోసం చేసే మార్పులు ఎల్లప్పుడూ పార్టీ నిర్ణయం మేరకే జరుగుతాయి. విధేయత లేని వ్యక్తుల కోసం పార్టీ నిర్ణయాలు మారవు. 2024 ఎన్నికల ముందు పార్టీ అధిష్ఠానం ఇచ్చిన భరోసాతో ఎంపీపీ తిరిగి తమ సొంత గూటికి తెలుగుదేశం పార్టీకే వచ్చారు. వాళ్లకు ఎప్పుడూ టిడిపి అంటే గౌరవం, నిబద్ధత ఉంది. కోవర్టుల కాలం ముగిసింది. త్వరలో పార్టీకి నష్టం తెచ్చిన వారిపై ఆధారాలతో సహా పార్టీ నిర్ణయం తీసుకుంటుంది. ఎవరు విధేయులు, ఎవరు అవకాశవాదులు అది పార్టీ నిర్ణయం చెబుతుంది. తెలుగుదేశం పార్టీ విధేయ కార్యకర్తల సొత్తు,కోవర్టుల సొత్తు కాదు.

